# చదువు

కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు

ఓ గారడివాడు పాము చర్మాన్ని నేలమీద పరచి నాగస్వరం ఊదుతున్నాడు. మధ్యమధ్యలో అక్కడున్న ప్రేక్షకులను చప్పట్లు కొట్ట మంటున్నాడు. వాళ్ళంతా ఆనందంగా చప్పట్లు చరుస్తున్నారు. రెచ్చిపోయిన ఆనందంతో గారడీవాడు నాగస్వరం ఊదుతున్నాడు. పాము బ్రతికి పైకి లేచి ఎప్పుడు పడగ విప్పుతుందాని ప్రేక్షకులు ఆరాటంగా చూస్తున్నారు.

"చూసిందిచాలుకానీ ఇకపద" అంటాడు తండ్రి.

"కొంచెం వెయిట్‌చేయి డాడీ! ఆ పాము బతుకుతుంది. చూసి వెళదాం" అంటాడు కొడుకు.

"ఆ పాము సంగతి, ఆ గారడీవాడి సంగతి నేను చెబుతాను పద. నువ్వు చూడాల్సినవి ముందు ముందు యింకా చాలా వున్నాయి" అంటూ తండ్రి కొడుకుని వెంటబెట్టుకుని ముందుకు సాగుతాడు.

కొంచెం దూరం వెళ్ళేసరికి ఓ మందులు అమ్మేవాడు కనబడ్డాడు. నేలమీద రకరకాల మూలికలు పరిచివున్నాయి. ఓ మూలికను చూపిస్తూ మందులు వాడు అంటాడు – "ఇది హిమాలయాల్లో మాత్రమే దొరుకుతుంది. ఎంతో శ్రమపడి పట్టుకొచ్చాను. దీనిని అరగదీసి రోజూ రెండుసార్లు పొద్దునా, సాయంత్రం తేనెలో కలిపి తాగితే కీళ్ళనొప్పులు, పక్షవాతం, అజీర్ణం తగ్గిపోయి యవ్వనం వస్తుంది. మతిమరపు తగ్గి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. కంటిచూపు మందగించినవాళ్ళకు ఇది అమోఘంగా ఉపయోగపడుతుంది."

"విన్నది చాల్లే కానీ ఇహపద" అన్నాడు తండ్రి.

"అదేమిటి డాడీ! ఇన్ని గుణాలున్న మందు మరి దొరకటం కష్టం కదా. మనమూ కొనుక్కుంటే మంచిది. హిమాలయాల్లోంచి తెచ్చానంటున్నాడు" అన్నాడు కొడుకు.

కొడుకు అమాయకత్వానికి తండ్రి చిన్నగా నవ్వి "ఆ మందులవాడి సంగతి, ఆ మూలిక సంగతి నీకు తెలిసేట్టు నేను చెబుతాను పద" అన్నాడు



# "అభినవానంద వర్ధనుడు" జమ్మలమడక మాధవరామశర్మ



సంస్కృతాంధ్ర భాషలలో నిరుపమానమయిన పాండిత్యం కలిగి సుమారు ఆరు దశాబ్దాలపాటు అనితర సాధ్యమయిన భాషా సేవ చేసిన శ్రీ జమ్మలమడక మాధవరామశర్మగారు జూలై 13వ తేదీ సాయంత్రం బంధుకోటిని, అశేష జనాళిని, దుస్తరమయిన దుఃఖసాగరంలో ముంచి తమ 82వ ఏట కీర్తిశేషులయ్యారు

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మగారు తెనాలి సమీపంలోని కొడితాడిపర్రు అగ్రహారంలో జన్మించారు. తండ్రి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు. తల్లి హనుమాయమ్మగారు.

శ్రీ శర్మగారు విజయనగరం మహారాజా సంస్కృత కళాశాలలో "ఉభయ భాషా ప్రవీణ" చదివారు. సంస్కృతాంధ్ర భాషలలోను, అలంకార శాస్త్రంలోనూ విశేషమైన కృషి చేసారు. అలంకార శాస్త్రం ఆయనకు కరతలామలకం. "ధ్వన్యాలోకం" రచించిన ఆనంద వర్ధనుణ్ణి, "రసగంగాధరం" రచించిన జగన్నాథ పండితరాయని ఆయన క్షుణ్ణంగా అధ్యయనం చేసారు. పెక్కు అలంకార శాస్త్రాలను సంస్కృత భాషలో నుంచి తెలుగులోకి అనువదించారు. భరతముని ప్రణీతమయిన నాట్య శాస్త్రాన్ని "నాట్యవేదం" అనే పేరుతో తెలుగులోకి మార్చారు.

అభ్యసించినవిద్యకు "అధీతి బోధాచరణ ప్రచారాలని నాలుగు దశలు. సంప్రదాయసిద్ధమయిన జ్ఞానం ఎవరయితే పొందుతారో, వారు, దానినే చెప్పడం, ఆ చెప్పినటువంటి దానిని ఆచరించడం, ఆ ఆచరించిన దానిని ప్రచారం చెయ్యడం: ఇవి ఆ నాలుగు దశలు.

శ్రీ శర్మగారు సంస్కృతాంధ్రాలను అధ్యయనం చేసి వాటిలోని శాస్త్ర విశేషాలను జీర్ణించుకుని, వాటిని విద్యార్థి లోకంలో ప్రచారం చేసారు. విద్య వలన పొందిన బుద్ధిని లోకానికి విద్యతో పాటుగా పంచిపెట్టిన ప్రాతః స్మరణీయుడు ఆయన.

రచయితగా, కవిగా, వక్తగా, శ్రీ జమ్మలమడక మాధవరామ శర్మగారు ఆంధ్రదేశానికి సుపరిచితులే.... తెనాలి సంస్కృత కళాశాలలోను, నెల్లూరు వేద సంస్కృత కళాశాలలోను, గుంటూరులోని ఎ. సి. కళాశాలలోను, డా కె. వి. కె. సంస్కృత కళాశాలలోను సంస్కృతోపన్యాసకులుగా పనిచేసి అపారమయిన విజ్ఞానాన్ని పంచిపెట్టారు.

ఆయన పాండిత్య ప్రకర్షకు ఎన్నో ప్రశంసలు లభించాయి. మహామహోపాధ్యాయ, దర్శనాచార్య సాహిత్యాచార్య లాక్షణిక శిరోమణి, శాస్త్ర విశారద, సాహిత్య సమ్రాట్, సాహిత్య విద్యాతీర్థ, అభినవానంద వర్ధన, రసజగన్నాథ మొదలయిన బిరుదులకు ఆయన అన్వర్థ నామధేయుడు. వీరు సత్యసాయి భగవానుని స్తుతిస్తూ 40 వేల శ్లోకాలను వ్రాయడం అద్భుతమయిన విషయం.

సంస్కృత భాషాభివృద్ధికి ఎంతో కృషి చేసి దేశవ్యాప్తంగా చాలా చోట్ల ప్రసంగించారు. భువన విజయం అనే సాహిత్య ప్రధానమయిన నాటకంలో స్వయంగా ఆయన తిమ్మరుసు పాత్ర ధరించి విశేషమయిన ప్రచారం చేసారు. ప్రాచ్య కళాశాలల పాండిత్య వైభవానికి శ్రీ శర్మగారు ప్రతీక.

కూలంకషమయిన సంస్కృతాంధ్ర భాషల అధ్యయనానికి ప్రాచ్య కళాశాలలే పట్టుకొమ్మలు. అటువంటి కళాశాలలో చదివిన శ్రీ మాధవరామ శర్మగారు తరువాతి కాలంలో ఆ కళాశాలలోనే అధ్యాపక వృత్తిని చేపట్టి తమ ఆశయాలకు అనుగుణంగా విద్యాబోధన చేసారు. అటువంటి మహా మహోపాధ్యాయుడు, ఆమరణం అవిశ్రాంత సాహితీ కృషీవలుడు తెలుగువారి హృదయంలో ఎల్లప్పుడూ నిలిచి ఉంటారనడంలో ఎంత మాత్రమూ అతిశయోక్తి లేదు.

- ఐలూరి నాగభూషణమ్

## చదువు

ఇద్దరూ కొంచెం ముందుకు వెళ్ళారు. అక్కడ జనం బాగా మూగివున్నారు. ఏవో కేకలు, అరుపులు వినబడుతున్నాయి. 'కొట్టండి, తన్నండి' అన్న అరుపులు వినబడుతున్నాయి. ఏమిటాని తండ్రి కొడుకులు గుంపులో తలబెట్టిచూశారు. ఎవడో జేబుదొంగ, డబ్బుకొట్టేసి పట్టుబడ్డాడు. అందరూ 'కొట్టండి, తన్నండి' అంటున్నారు కానీ ఎవరూ ముందుకురావడంలేదు. కొడుకు చాలా ఆదుర్దాగా చూస్తున్నాడు.

తండ్రి 'పదచాలు' అనేప్పటికి కొడుకుకు కోపం వచ్చింది. సస్పెన్స్ వదలిరావాలనిపించలేదు. అప్పుడు తండ్రి లాలనగా కొడుకుతో అన్నాడు "నాయనా! వాళ్ళు అతనిని ఏమీ చేయరు."

"ఎందుకని" అడిగాడు కొడుకు.

"నీకు సరిగ్గా వినబడిందో లేదో ఆ దొంగ అన్నాడు "నా దగ్గర ఓ చిన్న కెమేరావుంది. ఎవరైతే నన్ను కొడతారో వాళ్ళ ఫొటోలు అందులో పడతాయి. మీరు నన్ను మర్యాదగా పోలీసులకు అప్పగించండి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం మీకులేదు."

"అయితే ఆ దొంగను వాళ్ళు కొట్టరా! పోలీసులు శిక్షిస్తారా?" అడిగాడు కొడుకు.

"అవును. ప్రతివాడికి ఏ పనైనా ముందు ఇతరులు చేయాలని వుంటుంది. అందుకే ఎవరూ ముందుకు రారు. ఇకపోతే పోలీసుల సంగతి దొంగని కంటే దోచుకున్నవాణ్ణే పోలీసులు యక్ష ప్రశ్నలువేసి విసిగించి చంపుతారు. స్టేషను చుట్టూ తిరగలేక వాడి మచ్చుమాస్తుంది. అందుకే రిపోర్టు చేయటానికి స్టేషనుకు వెళ్ళరు. నువ్వు కూడా జేబుదొంగతనం చాకచక్యం నేర్చుకోవాలి. తప్పుచేసినా సమయస్ఫూర్తితో తప్పించుకోవాలి."

"అయితే ఆ గారడీవాడి సంగతి ఏమిట? పాము నిజంగా బ్రతుకుతుందా?"

"లేదు. అవి వొట్టిమాటలు. కొంచెంసేపైనతర్వాత అతడు పేకముక్కలు బయటకుతీసి గాలిలోకి విసురుతూ గారడీచేస్తాడు. అప్పుడు అందరూ పాముసంగతి మర్చిపోతారు. దీనినే . దృష్టి మళ్ళించడం అంటారు. ఓ పెద్ద సమస్యతో సతమతమౌతూంటే దానినుంచి దృష్టి మళ్ళించేందుకు మరో సమస్య సృష్టించాలి. అప్పుడు ప్రజలు మొదట సమస్యను మర్చిపోతారు."

"మరైతే ఆ మందులు అమ్మేవాడి సంగతి ఏమిటి?"

"ఏ మందులోనూ అన్ని శక్తులుండవు. ఉన్నా అన్నిటికీ అది పనిచేయదు. అతడు హిమాలయాల్నుంచి దానిని పట్టుకునిరా లేదు. మందులు అమ్మేవాడిలా మాటలు నేర్చుకోవాలి. లేనిదానిని వున్నట్టు నమ్మించాలి."

ఇలా మూడు రకాల వింతలు చూసిన తర్వాత వాటిని అర్ధంచేసుకున్న తర్వాత కొడుకుకు జ్ఞానోదయం కలిగింది.

"నాయనా! చదువులు ఎన్నివున్నా లాభం ఏమీలేదు. ఈ చదువుకున్నవాళ్ళని శాసించేది రాజకీయనాయకులే. వాళ్ళకు చదువుతో పనిలేదు. అందుకే నీకు ఇలాంటి చదువునేర్పాను. నువ్వు ఆ ముగ్గురి గుణాలు నేర్చుకుంటేచాలు దేశాన్ని ఏలవచ్చు. చరిత్రకు ఎక్కవచ్చు." చిన్నప్పుడు తండ్రి అన్న మాటలు యిప్పటికీ మంత్రిగారికి గుర్తుకువస్తూంటాయి.